చదువు

10

■ e-mail: edc@eenadu.in

హైదరాబాద్ ఈనాడు

మంగళవారం జనవరి 30, 2024

ఐఐటీలో లా కోర్సులు

ఐఐటీలంటే ఇంజినీరింగ్ కోర్సులకు ప్రసిద్ధి. అయితే గత కొన్నేళ్లగా ఇవి ఆర్ట్స్, హ్యుమానిటీస్, లాంగ్వేజ్‌లు, మేనేజ్‌మెంట్.. ఇలా భిన్న చదువులు అందిస్తున్నాయి. ఇలా ఇంజినీరింగేతర కోర్సులు అందించే సంస్థల్లో ఐఐటీ ఖరగ్‌పూర్ ముఖ్యమైంది. ఈ సంస్థ బోధిస్తోన్న.. ఎల్ఎల్‌బీ - ఇంటలెక్చువల్ ప్రాపర్టీ లా ప్రతిష్ఠాత్మకమైనదిగా గుర్తింపు పొందింది. అలాగే ఇక్కడి ఎల్ఎల్ఎం కోర్సులోనూ పలు స్పెషలైజేషన్లు లభిస్తున్నాయి. వీటిని పూర్తిచేసుకున్నవారు ప్రాంగణ నియామకాల ద్వారా ఆకర్షణీయ వేతనాలు పొందుతున్నారు.

అన్ని రంగాల్లోనూ సాంకేతికత ప్రాధాన్యం పెరుగుతోంది. కీలకమైన న్యాయ విద్యలో ఇప్పుడిదే అస్త్రమైంది. ఈ పరిజ్ఞానంతోనే ఎన్నో కేసుల్లో పరిష్కారం దక్కుతోంది. అందువల్ల సాంకేతిక నేపథ్యం ఉన్న న్యాయవాదులకూ గిరాకీ ఏర్పడింది. అలాగే సాంకేతిక సంస్థల్లో లీగల్ సేవలందించడానికి న్యాయవిద్యపై పట్టుతోపాటు ఐటీ చట్టాలు, ఆ రంగంలోని ఇతర అంశాలపై అవగాహన అవసరం. ఐఐటీ ఖరగ్‌పూర్ అందించే ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం కోర్సులు అందుకు ఉపయోగపడతాయి.

ఎల్ఎల్‌బీ

ఎల్ఎల్‌బీలో ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ మూడేళ్ల లా కోర్సును రెసిడెన్షియల్ విధానంలో ఈ సంస్థ అందిస్తోంది. మొత్తం 6 సెమిస్టర్లు ఉంటాయి. ఒక్కో సెమిస్టర్ ఫీజు రూ.55,750. ఈ కోర్సులో చేరినవారికి న్యాయవిద్యతో పాటు సైన్స్, టెక్నాలజీ, మేనేజ్‌మెంట్ అంశాల్లోనూ ప్రావీణ్యం కల్పిస్తారు.
అర్హత: ప్రథమ శ్రేణి మార్కులతో ఇంజినీరింగ్ / మెడిసిన్‌లో బ్యాచిరల్ డిగ్రీ లేదా పీజీలో ప్రథమ శ్రేణి మార్కులతో సైన్స్ / ఫార్మసీ డిగ్రీ లేదా ప్రథమ శ్రేణి మార్కులతో ఎంబీఏతోపాటు..ఇంజినీరింగ్ / మెడిసిన్‌లో యూజీ లేదా సైన్స్/ ఫార్మసీలో పీజీ.
ఎంపిక: కంప్యూటర్ ఆధారిత పరీక్షతో
పరీక్ష: మొత్తం ప్రశ్నపత్రం 200 మార్కులకు నిర్వహిస్తారు. ప్రతి ప్రశ్నకూ 2 మార్కులు. మొత్తం వంద ప్రశ్నలు వస్తాయి. రుణాత్మక మార్కులు లేవు. ప్రశ్నలన్నీ ఆబ్జెక్టివ్ తరహాలోనే ఉంటాయి. ఇందులో రెండు విభాగాలు ఉన్నాయి. పార్ట్-1లో మ్యాథ్స్ ఆప్టిట్యూడ్ 8, సైన్స్ ఆప్టిట్యూడ్ (కెమిస్ట్రీ, ఫిజిక్స్, బయాలజీ) 10 ప్రశ్నలు వస్తాయి. పార్ట్-1కి 36 మార్కులు. పార్ట్-2లో ఇంగ్లిష్ 35, లాజికల్ రీజనింగ్ 12, లీగల్ ఆప్టిట్యూడ్ 35 ప్రశ్నలు వస్తాయి. పార్ట్-2 మొత్తం 164 మార్కులు. పరీక్షలో అర్హత సాధించడానికి ఒక్కో విభాగంలోనూ 35 శాతం మార్కులు తప్పనిసరి. అర్హులైనవారి జాబితా నుంచి మెరిట్, రిజర్వేషన్ ప్రకారం అభ్యర్థులను కోర్సులోకి తీసుకుంటారు.

ఎల్ఎల్ఎం

ఇంటలెక్చువల్ ప్రాపర్టీ లా, ఇంటర్నేషనల్ లా స్పెషలైజేషన్లు ఉన్నాయి. కోర్సు వ్యవధి రెండేళ్లు. మొత్తం 4 సెమిస్టర్లు ఉంటాయి. ప్రతి సెమిస్టర్‌కూ రూ.75,750 ఫీజు చెల్లించాలి.
అర్హత: మూడేళ్లు లేదా ఐదేళ్ల ఎల్ఎల్‌బీ లేదా బీఎల్‌లో ప్రథమ శ్రేణి మార్కులతో ఉత్తీర్ణత.
ఎంపిక: కంప్యూటర్ ఆధారిత పరీక్షతో
పరీక్ష: ఎల్ఎల్‌బీ సిలబస్ నుంచి 120 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు వస్తాయి. ప్రతి ప్రశ్నకూ ఒక మార్కు. రుణాత్మక మార్కులు లేవు. ఇందులో అర్హత సాధించడానికి 35 శాతం మార్కులు తప్పనిసరి. ఇలా అర్హుల జాబితా నుంచి మెరిట్, రిజర్వేషన్లు అనుసరించి సీట్లు కేటాయిస్తారు.

ముఖ్య వివరాలు

ప్రస్తుతం ఆఖరు సెమిస్టర్ కోర్సుల్లో ఉన్న విద్యార్థులూ ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎంలకు దరఖాస్తు చేసుకోవచ్చు.
రెండు పరీక్షలకూ సంబంధించి మాదిరి ప్రశ్నలను ఐఐటీ ఖరగ్‌పూర్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. వాటిని పరిశీలించి, ప్రశ్నపత్రంపై అవగాహన పొందవచ్చు.

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: జనవరి 31 **దరఖాస్తు ఫీజు:** మహిళలు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, థర్డ్ జెండర్లకు రూ.1500. జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యుఎస్ పురుషులకు రూ.3000. **పరీక్ష తేదీ:** మార్చి 17 **పరీక్ష కేంద్రాలు:** ఏపీలో విశాఖపట్నం, తెలంగాణలో హైదరాబాద్

వెబ్‌సైట్: https://gateoffice.iitkgp.ac.in/law/index.php

ఏ నైపుణ్యం తగ్గింది?

విద్యాసంవత్సరం పూర్తి కావొస్తోంది. ఇక పట్టా పుచ్చుకున్న ప్రతి విద్యార్థి కలా ఉద్యోగమే! అందుకోసం తమ అన్ని నైపుణ్యాలకూ పదును పెట్టుకుని ఇంటర్వ్యూలకు సిద్ధమవుతుంటారు. కానీ ఉద్యోగ జీవితానికి అవసరమయ్యే కొన్ని అంశాల్లో మాత్రం వెనుకబడుతుంటారు. ముఖ్యంగా ఐటీ రంగంలో తరచూ కంపెనీలు చెప్పే మాట .. 'మాకు కావాల్సిన నైపుణ్యాలు కలిగిన అభ్యర్థులు దొరకడం లేదు' అని! మరి రోజువారీ ఐటీ కొలువులో ఎటువంటి స్కిల్స్ అవసరం అవుతాయో, పూర్తిస్థాయిలో ముఖాముఖీలకు సిద్ధమవ్వాలనుకునే అభ్యర్థులు ఏ అంశాలపై దృష్టిపెట్టాలో ఒకసారి చూద్దామా!

కొత్తగా ఉద్యోగ ప్రయత్నాలు మొదలుపెట్టేవారు అందరూ ఎన్నోకొన్ని నైపుణ్యాలు కలిగే ఉంటారు. కానీ కొందరు మాత్రమే కోరుకున్న కొలువును వెంటనే సాధించగలుగుతారు... ఎందుకు? అందరికీ నైపుణ్యాలున్నా, ఆ కొందరిలో ఏదో ప్రత్యేకత కనిపించడమే ఇందుకు కారణం. అలా అభ్యర్థులను ప్రత్యేకంగా నిలబెట్టే వాటిలో ఇప్పుడు చెప్పబోయే నైపుణ్యాలు ఉంటాయంటున్నారు నిపుణులు.

● తాజాగా చేసిన ఒక సర్వే ప్రకారం చాలావరకూ కంపెనీలు తాము అభ్యర్థుల నుంచి ఆశిస్తున్న కనీస విద్యార్హతలను తగ్గిస్తున్నాయి. వాటి స్థానంలో వారికి ఉండాల్సిన నైపుణ్యాలను పెంచుతున్నాయి. దాదాపు 42 శాతానికి పైగా సంస్థలు అభ్యర్థుల స్కిల్స్ ఆధారంగా మాత్రమే వారిని రిక్రూట్ చేసుకునేలా ఇప్పటికే మ్యాట్రిక్స్ తయారుచేసుకుంటున్నాయి.

అడాప్టబిలిటీ

ఎప్పటికప్పుడు అన్ని పరిస్థితులూ మనకు అనుకూలంగా ఉండవు.. ఏది ఎలా ఉన్నా ఆ సందర్భానికి తగిన విధంగా మనల్ని మనం మార్చుకోవడం, ఒదిగిపోవడం ముఖ్యమైన అంశం. ఇది బృందాల్లో కలిసిపోయి పనిచేసేందుకు దోహదం చేయడమే కాకుండా వ్యక్తిగత ఎదుగుదలకూ తోడ్పడుతుంది. అడాప్టబిలిటీ లేకపోతే సవాళ్లనూ, సమస్యలనూ దాటలేక వెనుకబడతాం. మార్పులను ఆహ్వానించి, ఆస్వాదించగలిగినప్పుడు వృత్తి జీవితం సాఫీగా, విజయవంతంగా సాగుతుంది. అందుకే ఐటీ కంపెనీలు ఈ లక్షణం కలిగిన అభ్యర్థుల కోసం వెతుకుతుంటాయి.

ఆర్గనైజింగ్ స్కిల్స్

వృత్తి జీవితంలో విజయవంతం కావాలంటే ఆర్గనైజింగ్ స్కిల్స్ తప్పనిసరి. స్థిరమైన ప్రణాళికతో ముందుకెళ్లడం లక్ష్యాలను గడువులోగా చేరుకోవడానికే కాదు, ఉత్పాదకతను పెంచడానికి కూడా సాయం చేస్తుంది. ఇది వ్యక్తిగతంగా ఉద్యోగి ప్రదర్శన, తద్వారా బృందం పనితీరును మెరుగుపరుస్తుంది. ఇవి లేని వారు టాస్కులను సకాలంలో పూర్తిచేయలేక, ఏది ముఖ్యమో ఏది కాదో తేల్చుకోలేక, అనుకున్న లక్ష్యాలను చేరుకోలేక సతమతమవుతారు.

కమ్యూనికేషన్

కేవలం మౌఖిక భావ ప్రసారం కాకుండా రాతపూర్వకమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలు ఐటీలో అత్యంత ఆవశ్యకం. మన భావాలను ఎదుటివారితో ఎటువంటి సందేహాలకు తావులేకుండా పంచుకునేందుకు, చక్కగా సంభాషించి కొత్త కొత్త ఆలోచనలు చేసేందుకు సంభాషణ నైపుణ్యాలు కావాలి. చాలాసార్లు రాతపూర్వకంగా కూడా ఈ సంభాషణలను సాగించాల్సి రావడం వల్ల భాషను మెరుగుపరుచుకోవాలి. అభ్యర్థులు తమ కమ్యూనికేషన్ తీరుపై కచ్చితంగా శ్రద్ధ వహించాలి.

యాక్టివ్ లిసనింగ్

మాట్లాడటం మాత్రమే కాదు, వినడం కూడా ఒక కళే. ఎదుటివారు చెప్పేది పూర్తిగా వినడం, విన్నాకే మాట్లాడటం, ముందస్తు అభిప్రాయాలతో వినకపోవడం, కేవలం సమాధానం చెప్పడానికి కాకుండా అర్థం చేసుకోవడానికి వినడం, మధ్యలోనే ఒక నిర్ణయానికి వచ్చేయకుండా పూర్తిగా విన్నాకే ఆలోచనలు పంచుకోవడం.. ఇవన్నీ యాక్టివ్ లిసనింగ్‌లో భాగం. తాము చెప్పేది పూర్తిగా వినేవారంటే ఎదుటివారికి నమ్మకం, ఆసక్తి ఏర్పడతాయి. ఇది బృంద ప్రదర్శనను మెరుగుపరుస్తుంది.

టైమ్ మేనేజ్‌మెంట్

ప్రొడక్ట్ కంపెనీలైనా, సర్వీస్ కంపెనీలైనా అభ్యర్థుల టైమ్ మేనేజ్‌మెంట్ స్కిల్స్‌ను ఒక ముఖ్యవిషయంగా పరిగణిస్తున్నాయి. తీవ్రమైన ఒత్తిడి ఉండే ఈ రంగంలో డెడ్‌లైన్‌లతో పోటీపడుతూ పనిచేసేవారే కంపెనీలకు కావాలి. బృందాలవారీగా పనిచేసేటప్పుడు కేవలం ఒక అభ్యర్థి వద్ద జరిగే ఆలస్యం మొత్తంగా ప్రదర్శనను, తద్వారా ప్రాజెక్టు పురోగతిని దెబ్బతీయగలదు. పెద్ద టాస్కులను చిన్నవిగా విభజించుకోవడం, ముఖ్యమైన వాటిని ముందుగా పూర్తిచేయడం, పనికి తగిన టూల్స్‌ను ఎంచుకోవడం, పూర్తిస్థాయిలో ఫోకస్ నిలిపేలా సాధన చేయడం.. ఇటువంటి వాటితో టైమ్ మేనేజ్‌మెంట్‌ను మెరుగు పరుచుకోవచ్చు.

క్రిటికల్ థింకింగ్

నిరంతరం మారిపోయే టెక్నాలజీ, విశ్లేషణాత్మకంగా, సృజనను మేళవించి పనిచేయాల్సిన రంగం కావడంతో దీనికి క్రిటికల్ థింకింగ్ నైపుణ్యాలు చాలా ముఖ్యం. ఏదైనా విషయాన్ని పరిశోధించేందుకు, దానిపట్ల మెరుగైన నిర్ణయాలు తీసుకునేందుకు, స్వతంత్రంగా వ్యవహరిస్తూనే బృందాలతో కలిసి పనిచేసేందుకు, లక్ష్యసాధనలో స్థిరంగా ఉండేందుకు, విమర్శనాత్మకంగా ఆలోచించేందుకు.. ఇలా అన్నింటికీ క్రిటికల్ థింకింగ్ అవసరం అవుతుంది. ఏదైనా విషయాన్ని పైపైన చూసేసి నిర్ణయానికి వచ్చేయకుండా అన్నికోణాల్లోనూ అర్థం చేసుకునేందుకు ఇది చాలా అవసరం.

ప్రొయాక్టివ్‌నెస్

దేనిలో అయినా చురుగ్గా పాలుపంచుకుంటూ నిత్యం ఉల్లాసంగా కనిపించేవారు తమ చుట్టూ ఉన్న వాతావరణాన్ని కూడా ఆహ్లాదంగా మార్చగలరు. ఏ పని చెప్పినా నన్ను కాదు అన్నట్లు ఊరుకోవడం, చేయగలిగి కూడా పిలిచేవరకూ స్పందించకపోవడం, పనుల పట్ల అనాసక్తితో ఉన్నట్లు కనిపించడం.. ఉద్యోగ జీవిత ఎదుగుదలకు అంత మంచిది కాదు. ముఖ్యంగా కెరియర్ ఆరంభంలో ఉన్నవారు ప్రొయాక్టివ్‌గా ఉండటం చాలా అవసరం.

ప్రొఫెషనలిజం

శ్రద్ధ, అంకితభావం, బాధ్యత అనేవి ఒక సాధారణ అభ్యర్థిని అసాధారణ ఉద్యోగిగా మార్చగలవు. ప్రొఫెషనల్‌గా ఉండటమనేది ఐటీకి చాలా అవసరం. తమ పాత్ర, పనులకు జవాబుదారీగా ఉండటం, సమస్యలను ఎదుర్కోవడం, విమర్శలను తీసుకోవడం, సంస్థ పేరుప్రఖ్యాతులను కాపాడేలా నడుచుకోవడం, సహోద్యోగులతో పద్ధతిగా మెలగడం.. ఇవన్నీ అభ్యర్థి ప్రొఫెషనలిజాన్ని నిలబెట్టేవే. ముఖ్యంగా క్లయింట్లతో తరచూ కలసి మాట్లాడాల్సిన పోస్టుల్లో ఉండేవారికి ఇది కచ్చితంగా ఉండాల్సిన లక్షణం.

కోఆపరేషన్

పరస్పర అంగీకారం, సహకారం మిగతా వృత్తులతో పోలిస్తే ఐటీలో అధికంగా అవసరం. ఎందుకంటే ఈ ఉద్యోగులు తరచూ వివిధ బృందాలతో పనిచేయాల్సి వస్తుంది. కోఆపరేటివ్ ధోరణి లేకపోతే అలా పనిచేసేటప్పుడు ఇబ్బందులు ఎదురవుతాయి. అవసరమైనప్పుడు రాజీపడటం, విభిన్న ఆలోచనలున్నా బృందంగా ముందుకు వెళ్లడం.. ఇవన్నీ అవసరం అవుతాయి. ఇలా ఉండటం వ్యక్తిగత వికాసానికి, నిరంతర అభ్యాసానికి సైతం దోహదపడుతుంది.

గ్రాటిట్యూడ్

కంపెనీ పట్ల, సహోద్యోగుల పట్ల కృతజ్ఞతతో మెలగడం సహృదయతను చాటుతుంది. సహాయపడిన వారిని అభినందించడం, పక్కవాళ్ల పనికి క్రెడిట్ తీసుకోకుండా నిజాయతీగా ఉండటం, ఎదుటివారి తప్పులను ఎత్తిచూపకుండా సామరస్యంగా చర్చించడం- ఇవన్నీ గ్రాటిట్యూడ్‌కు అదనంగా మరికొన్ని అంశాలు. ఎదుటివారి విజయాలను మనస్ఫూర్తిగా అభినందించగలిగినప్పుడే బంధాలు బలపడతాయనే విషయాన్ని గుర్తించాలి.

అగ్రీ టు డిస్‌అగ్రీ

నలుగురు కలిసి ఒకచోట పనిచేసేటప్పుడు భిన్నాభిప్రాయాలు అత్యంత సహజం. మన ఆలోచన, అభిప్రాయాల కంటే కూడా ప్రాజెక్టు/టీమ్‌కు ఏది మెరుగైన ఆలోచన అనేది ఎంచుకుని దాన్నే సమర్థించగలిగేలా ఉండాలి. అన్నీ మనకు నచ్చాల్సిన పని లేదు.. కాని అవసరం అనుకున్నప్పుడు మన ఆలోచనతో ఏకీభవించని అంశాన్ని సైతం అంగీకరించడం నేర్చుకోవాలి. ఈ ప్రక్రియలో మానసికంగా స్థిరంగా ఉండేందుకు ప్రయత్నించాలి. ఇదే సమయంలో విమర్శలను స్వీకరించడం కూడా సాధన చేయాలి. విభిన్నమైన అభిప్రాయాలను గౌరవించాలి.

అప్రెంటిస్‌లు

దక్షిణ రైల్వేలో 2,860 అప్రెంటిస్ ఖాళీలు

సదరన్ ఇండియన్ రైల్వే వివిధ విభాగాల్లో కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
వర్క్‌షాప్‌లు/ యూనిట్‌లు: సిగ్నల్ అండ్ టెలికమ్యూనికేషన్ (పొదనూర్, కోయంబత్తూర్), క్యారేజ్ అండ్ వేగన్ (పెరంబుర్), రైల్వే హాస్పిటల్ (పెరంబుర్), తిరువనంతపురం డివిజన్, పాలక్కడ్ డివిజన్, సాలెమ్ డివిజన్, లోకో (పెరంబుర్), ఎలక్ట్రికల్ (పెరంబుర్), ఇంజినీరింగ్ (అరక్కోణం), చెన్నై డివిజన్, మెకానికల్ (డీజిల్), క్యారేజ్ అండ్ వేగన్ ఎలక్ట్రికల్/రోలింగ్ స్టాక్ (అరక్కోణం, అవది, తంబరం, రాయపురం), సెంట్రల్ (పొన్నమలై), తిరుచిరాపల్లి డివిజన్, మధురై డివిజన్.
ట్రేడులు: ఫిట్టర్, వెల్డర్ (గ్యాస్ అండ్ ఎలక్ట్రిక్), ఎంఎల్‌టీ, టర్నర్, సీఓపీఏ, ప్లంబర్, పీఏఎస్ఏ, ఎలక్ట్రికల్, కార్పెంటర్, పెయింటర్, డీజిల్ మెకానిక్, మెకానికల్, అడ్వాన్స్‌డ్ వెల్డర్, ఎలక్ట్రీషియన్, మెషినిస్ట్ తదితరాలు.
అర్హత: కనీసం 50% మార్కులతో పదో తరగతి, ఇంటర్‌తో పాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ.
శిక్షణ కాలం: ఫిట్టర్, వెల్డర్ (గ్యాస్ అండ్ ఎలక్ట్రిక్), మెడికల్ ల్యాబొరేటరీ టెక్నీషియన్స్ ట్రేడులకు 15 నెలల నుంచి 2 ఏళ్లు, ఇతర ట్రేడులకు 1 సంవత్సరం.
దరఖాస్తు ఫీజు: రూ. 100. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళా అభ్యర్థులకు దరఖాస్తు ఫీజు లేదు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 28-02-2024
వెబ్‌సైట్: https://sr.indianrailways.gov.in/

వాక్-ఇన్స్

హ్యాండీమ్యాన్, యుటిలిటీ ఏజెంట్‌లు

గ్వాలియర్‌లోని ఏఐ ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ లిమిటెడ్ ఫిక్స్‌డ్ టర్మ్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన 44 పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్: 18
హ్యాండీమ్యాన్: 21
ర్యాంప్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్/ యుటిలిటీ ఏజెంట్ కమ్ ర్యాంప్ డ్రైవర్: 05
అర్హత: పోస్టును అనుసరించి పదో తరగతి, సంబంధిత విభాగంలో ఐటీఐ, డిప్లొమా, డిగ్రీతో పాటు పని అనుభవం.
ఇంటర్వ్యూ తేదీలు: జనవరి 30, 31, ఫిబ్రవరి 1, 2 **స్థలం:** హోటల్ త్రిష్టా ఇన్, కేసర్ బాగ్ కాలనీ మేళా రోడ్, గ్వాలియర్ (ఎంపీ).
వెబ్‌సైట్: https://aiasl.in/

నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

ఇండియన్ ఆర్మీలో ...

ఇండియన్ ఆర్మీ 63వ, 34వ షార్ట్ సర్వీస్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) కోర్సులో 381 ఖాళీల్లో ప్రవేశాలకు సంబంధించి అవివాహిత పురుష, మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.
63వ షార్ట్ సర్వీస్ కమిషన్ (టెక్)
పురుషులు: 350
ఇంజినీరింగ్ స్ట్రీమ్: సివిల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్, ఇతర ఇంజినీరింగ్ స్ట్రీమ్స్.
34వ షార్ట్ సర్వీస్ కమిషన్ (టెక్)
మహిళలు: 29
ఇంజినీరింగ్ స్ట్రీమ్: సివిల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్.
ఎన్ఎన్‌సీ డబ్ల్యూ టెక్: 1
ఎన్ఎన్‌సీ డబ్ల్యూ నాన్-టెక్: 1
అర్హత: సంబంధిత విభాగంలో బీఈ, బీటెక్/ ఏదైనా విభాగంలో డిగ్రీ.
వయసు: 01-10-2024 నాటికి 20-27 సంవత్సరాల మధ్య ఉండాలి.
ఎంపిక: దరఖాస్తుల షార్ట్‌లిస్ట్, స్టేజ్-1, స్టేజ్-2 ఎగ్జామినేషన్, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 21-02-2024.
కోర్సు ప్రారంభం: అక్టోబర్ 2024.
వెబ్‌సైట్: https://joinindianarmy.nic.in/Authentication.aspx

సుప్రీం కోర్టులో 90 లా క్లర్క్ పోస్టులు

న్యూదిల్లీలోని భారత సర్వోన్నత న్యాయస్థానం ఒప్పంద ప్రాతిపదికన లా క్లర్క్ కమ్ రిసెర్చ్ అసోసియేట్ పోస్టుల నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.
లా క్లర్క్ కమ్ రిసెర్చ్ అసోసియేట్: 90 పోస్టులు
అర్హతలు: న్యాయశాస్త్రంలో బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు రిసెర్చ్/ అనలిటికల్ స్కిల్స్, రాత సామర్థ్యం, కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
పయోపరిమితి (15.02.2024 నాటికి): 18 నుంచి 32 సంవత్సరాల మధ్య ఉండాలి.
జీత భత్యాలు: నెలకు రూ.80,000.
పరీక్ష విధానం: పార్ట్-1, 2 రాత పరీక్షలు, ఇంటర్వ్యూ ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 15-02-2024.
రాత పరీక్ష తేదీ: 10.03.2024.
వెబ్‌సైట్: https://main./sci.gov.in/

నేషనల్ డిఫెన్స్ అకాడమీలో ..

పుణె ఖడక్‌వాస్లాలోని నేషనల్ డిఫెన్స్ అకాడమీ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా 198 గ్రూప్ 'సి' (బ్యాక్‌లాగ్ సహా) ఖాళీల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
★ లోయర్ డివిజన్ క్లర్క్- 16 ★ స్టెనోగ్రాఫర్ గ్రేడ్ 2- 01 ★ డ్రాఫ్ట్స్‌మ్యాన్- 02 ★ సినిమా ప్రొజెక్షనిస్ట్-II- 01 ★ కుక్- 14 ★ కంపోజిటర్-కమ్ ప్రింటర్- 01 ★ సివిలియన్ మోటార్ డ్రైవర్ (ఓజీ)- 03 ★ కార్పెంటర్- 02 ★ ఫైర్‌మ్యాన్- 02 ★ టీఏ-బేకర్ అండ్ కాన్‌ఫెక్షనర్- 01 ★ టీఏ- సైకిల్ రిపేరర్- 02 ★. టీఏ-ప్రింటింగ్ మెషిన్ ఆపరేటర్- 01 ★ టీఏ-బూట్ రిపేరర్- 01 ★ మల్టీ టాస్కింగ్ స్టాఫ్ ఆఫీస్ అండ్ ట్రైనింగ్- 151
వయసు: ఎల్‌డీసీ/ స్టెనోగ్రాఫర్/ డ్రాఫ్ట్స్‌మ్యాన్/ డ్రైవర్/ ఫైర్‌మెన్ పోస్టులకు 18-27 ఏళ్లు. ఇతర పోస్టులకు 18-25 ఏళ్ల మధ్య ఉండాలి. **అర్హత:** పోస్టును అనుసరించి మెట్రిక్యులేషన్, 12వ తరగతి, ఐటీఐ, సంబంధిత విభాగంలో డిప్లొమాతో పాటు పని అనుభవం. **ఎంపిక:** పోస్టును అనుసరించి రాత పరీక్ష, స్కిల్/ ప్రాక్టికల్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 'ఎంప్లాయ్‌మెంట్ న్యూస్'లో ఉద్యోగ ప్రకటన ప్రచురితమైన తేదీ నుంచి 21 రోజుల్లోగా దరఖాస్తు చేసుకోవాలి.
వెబ్‌సైట్: https://ndacivrect.gov.in/

ఓయూ దూరవిద్యలో డిగ్రీ, పీజీ

హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ జి. రామ్ రెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్, దూరవిద్య విధానంలో (ఫేజ్-2) అడ్మిషన్ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది
1. ఎంబీఏ, ఎంసీఏ 2. ఎంఏ: హిందీ, ఉర్దూ, తెలుగు, సంస్కృతం, ఇంగ్లిష్, ఫిలాసఫీ, సోషియాలజీ, పబ్లిక్ పర్సనల్ మేనేజ్‌మెంట్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, సైకాలజీ. 3. ఎమ్మెస్సీ: మ్యాథ్స్, స్టాటిస్టిక్స్ 4. ఎంకాం 5. బీఏ 6. బీకాం 7. బీబీఏ 8. అడ్వాన్స్‌డ్ డిప్లొమా: మ్యాథమెటిక్స్, ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచింగ్, బిజినెస్ మేనేజ్‌మెంట్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా ఇన్ బయోఇన్ఫర్మేటిక్స్, కంప్యూటర్ అప్లికేషన్స్, డేటా సైన్స్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్, వేదిక్ ఆస్ట్రాలజీ 9. అడ్వాన్స్‌డ్ పీజీ డిప్లొమా: వేదిక్ ఆస్ట్రాలజీ 10. సర్టిఫికెట్ కోర్సు: యోగా
అర్హత: కోర్సును అనుసరించి పదో తరగతి, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ. **బోధన మాధ్యమం:** కోర్సును బట్టి ఇంగ్లిష్ లేదా తెలుగు లేదా ఉర్దూ రెండు మాధ్యమాలు.
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.300. **ఫేజ్-II అడ్మిషన్లకు చివరి తేదీ:** 31-03-2024.
వెబ్‌సైట్: http://www.oucde.net/index.php

మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్‌లు

సిద్దిపేటలోని మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్... కాంట్రాక్ట్ ప్రాతిపదికన ప్రభుత్వాసుపత్రుల్లో 17 మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఎంబీబీఎస్/ బీఏఎంఎస్/ బీఎస్సీ(నర్సింగ్)/ జీఎన్ఎం.
వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను 'జిల్లా వైద్యారోగ్య అధికారి కార్యాలయం, మహబూబ్‌నగర్' చిరునామాకు పంపాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: 31.01.2024.
వెబ్‌సైట్: https://mahabubnagar.telangana.gov.in/

ఎన్‌పబీఎఫ్ఐడీలో..

ముంబయిలోని నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ (ఎన్‌ఏబీఎఫ్ఐడీ), రెగ్యులర్ ప్రాతిపదికన 12 సీనియర్ అనలిస్ట్ ఖాళీల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా/ డిగ్రీ/ పీజీ, ఐసీడబ్ల్యూఏ/ సీఏఫ్ఏ/ సీఎంఏ/ సీఏతో పాటు పని అనుభవం.
వయసు: 01-01-2024 నాటికి 21 నుంచి 40 సంవత్సరాల మధ్య ఉండాలి.
ఎంపిక: ఆన్‌లైన్ పరీక్ష, వ్యక్తిగత ఇంటర్వ్యూ ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 02-02-2024.
వెబ్‌సైట్: https://nabfid.org/

స్టైపెండరీ ట్రైనీ/ సైంటిఫిక్ అసిస్టెంట్‌లు

రావత్‌భట రాజస్థాన్ సైట్‌లోని న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ 53 పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
1. స్టైపెండరీ ట్రైనీ/ సైంటిఫిక్ అసిస్టెంట్ (డిప్లొమా): 49
2. స్టైపెండరీ ట్రైనీ/ సైంటిఫిక్ అసిస్టెంట్ (సైన్స్ గ్రాడ్యుయేట్): 04
విభాగాలు: మెకానికల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్, ఫిజిక్స్.
అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా/ బీఎస్సీ.
వయసు: 14-02-2024 నాటికి 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
దరఖాస్తు రుసుము: రూ.150. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ఈఎస్ఎం, మహిళా అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 14.02.2024.
వెబ్‌సైట్: www.npcil.nic.in/index.aspx

ప్రవేశాలు

ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్, వేదిక్ ఆస్ట్రాలజీ

9. అడ్వాన్స్‌డ్ పీజీ డిప్లొమా: వేదిక్ ఆస్ట్రాలజీ 10. సర్టిఫికెట్ కోర్సు: యోగా
అర్హత: కోర్సును అనుసరించి పదో తరగతి, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ. **